# గంజాయి మత్తుపదార్ధాల నియంత్రణపై అవగాహన

**రామకృష్ణాపూర్-నవభూమి** పట్టణంలోని స్థానిక వారంతపు సంత ఏరియాలో ఆదివారం పట్టణ పోలీసులు ఆధ్వర్యంలో గంజాయి,మత్తుపదార్థాల నియంత్రణ కోసం ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ కోసం పలు అవగాహనా కార్యక్రమాలు చేపట్టి ప్రజలను ముఖ్యంగా యువతను చైతన్యవంతులను చేస్తూ వారిని గంజాయి ఇతర మత్తుపదార్థాలకు అలవాటుపడకుండా చేస్తున్నామనీ అన్నారు. గంజాయి సేవించేవారు,అమ్మే వ్యక్తుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోని వారి మీద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నామని పేర్కొన్నారు. యువతకు ఎట్టిపరిస్థితుల్లోను డ్రగ్స్,ఇతర మత్తుపదార్థాలకు బానిసలు కాకూడదనీ, తల్లితండ్రులు ప్రతిక్షణం తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని తెలిపారు. పట్టణంలో గంజాయి, డ్రగ్ ఇతర మత్తుపదార్థాల కోసం సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు తప్పకుండా తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, జంగు, బ్లూ కోల్ట్ సిబ్బంది సురేష్, సునీల్,ప్రజలు పాల్గొన్నారు.



# జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 21** జిల్లాలో అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా తెలిపారు శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్క రించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక ధర్మకంచ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్,డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ చేతన్తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ముఖ్య అతిథులుగా పాల్గొనీమాట్లాడారు. ఆరోగ్యమేమహాభాగ్యం అని ఇందుకోసం యోగ ఎంతగానో దోహద పడుతుందన్నారు జిల్లా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని.. యోగను ప్రతీ ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు ఈకార్యక్రమాన్ని జిల్లా స్థాయిలోనే కాకుండా మండల స్థాయిలో కూడా వివిధ ప్రదేశాల్లో పాఠశాలలో కార్యాలయల్లో కూడా నిర్వ హించామన్నారు నిత్యజీవితంలో ప్రతీ ఒక్కరు విధిగా యోగను అలవాటు చేసు కోవాలని. దానివల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు రావన్నారు యోగ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని... యోగ ఆసనాలు చేయడం వల్ల ఒత్తిడి తగ్గి.ఏకాగ్రత, రోగ నిరోధక శక్తి కూడా పెంచుతుందన్నారు అనేక శారీరక,ఆరోగ్య ప్రయోజనాలను అందించే యోగ అందరి జీవితం లో ఒక భాగం కావాలన్నారు ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చని.వయస్సుతో సంబంధం లేకుండ ప్రతీఒక్కరు.. యోగ కోసం రోజులో కొంత సమయం కేటాయించాలిసిన అవసరం తప్పకుండ ఉందన్నారు ఈకార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, విద్యార్థులు, యువత, ప్రజలు పాల్గొన్నారు

# ట్రాలీ ఆటో యూనియన్ మండల అధ్యక్షుడిగా జిల్లెల శంకర్



**కాటారం,జూన్ 22 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా జిల్లెల శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మొదటగా కాటారం మండల ట్రాలీ ఆటో యూనియన్ సభ్యులు మండల కేంద్రంలో సమావేశమై సంఘానికి సంబంధించిన పలు సమస్యలను యాభై మంది సభ్యుల సమక్షంలో చర్చించుకుని సంఘం అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనగా ఎన్నికైన ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు జిల్లెల శంకర్ మాట్లాడుతూ నా ఎన్నికలకు సహకరించి,ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియ జేశాడు.ట్రాలీ ఆటో యూనియన్ సమస్యల కొరకు,యూనియన్ అభివృద్ధి కొరకు నా వంతుగా కృషి చేస్తానని తెలిపాడు.ఈ కార్యక్రమంలో మండలం లోని ట్రాలీ ఆటో యజమానులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.


# మానవత్వం చాటుకున్న మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్

**కాటారం అంగడి బజార్‌లో నూతన మోటార్ ఫిట్టింగ్**



**కాటారం,జూన్ 22 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీ లోని అంగడి బజార్ లో బోరు మోటర్ చెడిపోయి నీటికీ ఇబ్బంది కావడంతో ఆ కాలనీ లోని ప్రజలు కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్దన్ కు విన్నవించు కోవడంతో వెంటనే స్పందించిన తోట జనార్దన్ కొత్త బోరు మోటర్ ఇప్పించి ఫిట్టింగ్ చేయించాడు.వెంటనే స్పందించి కొత్త బోరు మోటర్ ఇప్పించి నీటి సమస్యలను తీర్చినందుకు అంగడి బజార్ కాలనీవాసులు తోట జనార్దన్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

# వీపనగండ్ల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్‌కు పానుగల్ మండల అదనపు బాధ్యతలు



**వీపనగండ్ల, జూన్ 23 నవభూమి** వీపన గండ్ల మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్‌కు పానుగల్ మండల ఇంచార్జ్ ఏడిఏగా ప్రభుత్వం నియమించింది. గతంలో పానగల్ మండల ఏడిఏగా బాధ్యతలు నిర్వహించిన చంద్రశేఖర్ బదిలీపై వెళ్లగా ఈ స్థానంలో డాకేశ్వర్ గౌడ్ కు ప్రభుత్వం అదనపు బాధ్యతలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, ప్రణాళిక ప్రకారం విధులు నిర్వహిస్తూ రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. అదనపు బాధ్యతలు స్వీకరించిన డాగేశ్వర్ గౌడ్ కు పలువురు అభినందనలు తెలిపారు.

## అన్నదాతకి అండగా

# ఖరీఫ్ పంటలకు ఆర్థిక భరోసా

- 175563 మంది రైతులకు 211.21 కోట్ల నిధుల జమతో రైతుల హర్షం
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్







**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 22** దేశానికి వెన్నెముక లాంటి రైతన్నను ఆర్థికంగా ఆదుకునేందుకే ప్రభుత్వం ప్రారంభించిన 'రైతుభరోసాపథకంతోజిల్లాలో ఇప్పటివరకు 175563 మంది రైతులు లబ్ధి పొందారని దాంతో రైతులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదివారం తెలిపారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు వానాకాలం పంట సాగులో పెట్టుబడిఅవసరాలనుతీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా నిలుస్తూ రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతల బ్యాంక్ ఖాతాల్లో ఆర్థిక సహాయం జమ చేస్తున్నది ప్రజా ప్రభుత్వమని అన్నారు.జిల్లాలో వానా కాలం 2025 రైతు భరోసాలో భాగంగాపంట పెట్టుబడి సాయం కింద 175563 మంది రైతులకుగాను 211.21కోట్లనిధులు నేరుగా రైతుల ఖాతాలో జమ కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో 215000 ఎకరాల్లో వరి,125000 ఎకరాల్లో పత్తి, 3670 ఎకరాల్లో మొక్క జొన్న,3500 ఎకరాల్లో కందులు తదితర పంటలు కలిపి 349930 ఎకరాల్లో ఆయా పంటలు సాగు చేసేందుకు రైతులు సమాయాత్తమవు తున్నారని తెలిపారు ఇందుకోసం 6359 మెట్రిక్ టన్నుల యూరియాను.. అలాగే సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు నకిలీ విత్తనాలు అమ్మకుండా.ఎప్పటికప్పుడుతనిఖీలుచేస్తూ పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. మండలాల వారీగా రైతుభరోసా నిధుల విడుదలను కలెక్టర్ వివరాలు తెలిపారు.చిల్పూర్ మండలంలో 12,571మంది రైతులకు గాను 14.90కోట్లరూపాయలు,స్టేషన్ ఘనపూర్ మండలంలో14085 మంది రైతులకు గాను 15.57 కోట్లు,లింగాలగణపురంమండలంలో 14386 మంది రైతులకు గాను 18.08 కోట్ల రూపాయలు,రఘునాథపల్లి మండలంలో 20077 మంది రైతులకు గాను 24.76 కోట్ల రూపాయలు,జఫర్గఢ్ మండలంలో 14609 మంది రైతులకు గాను16.39కోట్ల రూపాయలు,బచ్చన్నపేట మండలంలో 17431 మంది రైతులకు గాను 21.77 కోట్ల రూపాయలు,జనగాం మండలంలో 15076 మంది రైతులకు గాను 17.86 కోట్ల రూపాయలు,నర్మెట్ట మండలంలో 10430 మంది రైతులకు గాను 12.51 కోట్ల రూపాయలు, తరిగొప్పుల మండలంలో 8048 మంది రైతులకు గాను 9.77 కోట్లు రూపాయలు,దేవరపుల మండలంలో 16558 మందిరైతులకు గాను 20.67 కోట్ల రూపాయలు,కొడకండ్ల మండలంలో 9792 మంది రైతులకుగాను 11.80 కోట్ల రూపాయలు, పాలకుర్తి మండలంలో 22500 మంది రైతులకు గాను 27.06 కోట్ల రూపాయలు జమ అయ్యాయని తెలిపారు రైతు భరోసా పడి.రుణమాఫయిందన్నారు పాలకుర్తి మండలం ఎర్రవేను గ్రామానికి చెందిన సింగిరెడ్డి సత్తయ్యకి 5ఎకరాల24 గుంటల భూమి ఉండగా.33,600 రైతు భరోసా కింద ప్రభుత్వం తనకు సహాయం చేసిందని.వానాకాలం పంట పెట్టుబడికి ఈ సాయం మాకు ఎంతగానో దోహద పడు తుందని.రైతుల పక్షాన నిలబడుతున్న ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎరువులు విత్త నాలకు వాడుతామన్నారు.స్టేషన్ఘన్పూర్ మండలం శివుని పల్లి గ్రామానికి చెందిన గండ్ల రంగయ్య అనేరైతుకి 6.06ఎకరాల భూమి ఉండగా పెట్టుబడి సాయం కింద 36900 రూపాయలు జమ అయ్యాయని సమయానికి ఎరువులు, విత్తనాలు కొనుకునేందుకు ఈడబ్బులు ఎంతో ఉపయోగ పడతాయని సంతోషం వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

## టియన్స్ న్యూట్రసిటికల్ ఆకు పచ్చర్‌ను

# ప్రారంభించిన స్టేషన్ ఘనపూర్ ఎస్సై

**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 22** స్టేషన్ఘన్పూర్ మండల కేంద్రంలో టీయన్స్ న్యూట్రసిటికల్ ఆకుపచ్చర్ ను అండర్ బ్రిడ్జి వద్ద ఎస్సై వినయ్కుమార్ ముఖ్యఅతిదిగా పాల్గొని ఆదివారం ప్రారంభించారు. ఈకార్య క్రమంలోడాక్టర్ పుట్ట.రవీందర్ మాట్లాడుతూ,36 సంవత్సరాలుగా సుదీర్ఘ అనుభవం గల ఆరోగ్య నిపుణులచే బయో ఇంజనీరింగ్ ఉత్పత్తులు (అక్కు ప్రెషర్) న్యూట్రిషన్ ఫుడ్ సప్లమెంటరీ కాస్మోటిక్ ద్యూటీకి సంబంధించిన ఉత్పత్తులు అన్ని రకాల మెరుగైన ప్రమాణాలతో డబ్ల్యూ హెచ్ వో ఐఎస్వో9001,2008,1000పైగా సర్టి ఫికెట్స్ కలిగిన సంస్థ టీయన్స్ ఎన్నో రకాలైన దీర్ఘకాలిక సమస్యలతో బాధ పడుతున్న వారికి మానసిక సమస్యలతో ఇబ్బంది వ్యాధులను మెరుగుగైన అక్క ప్రెసిర్ టీయన్స్ ద్వారా బాగు చేయబడును అని తెలియపరిచినారు. తిమ్మిర్లు, చురుకు దనము,మోకాళ్ళనొప్పులు, కీళ్ల నొప్పులు కండరాలనొప్పులు, రక్తంలోని రక్తప్రసరణ శ్వాసకోశ ఇబ్బందులు,తుంటినొప్పి కీలు వాపులు, నడుమునొప్పి, నాడి వ్యవస్థ సమస్యలు మలబద్ధకము నిద్రలేమి అధిక బరువు మధుమోహం, ఆయాసము,సియాటికా, గ్యాస్టిక్ ట్రబుల్, మెదడు సమస్యలు,ఒత్తిడి,రక్తపోటు,భయాందోళన నియంత్రి స్తుందని బ్లడ్ సర్కులేటరీ మసాజ్ ద్వారా నయం చేయబడతాయని తెలియ పరిచినారు. 2015 వరల్డ్ గిన్నిస్ రికార్డ్ పొందిన సంస్థ టీయన్స్ పౌ%శీ%డర్ టియాన్స్ గ్రూప్ మిష్టర్.ఎల్ఐ జినియన్,ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్ రడపాక ఆదాం76856772 రాయల్ బీమ్ హెల్త్ కేర్ తెరపి సెంటర్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈకార్య క్రమంలో రహీం ఎండి జేరిపోతుల సుధాకర్ గంగాధరి రవీందర్ గాదపాక మధు గుర్రం నవీన్ మునిగాల భాస్కర్ , రడపాక సురేష్ మాతంగి వెంకటయ్య నీల రవి మంద శీను వాస్ చెన్నూరి రమేష్ సింగిరెడ్డి ఎల్లయ్య కలకొల్ల రాజశేఖర్,చింత బన్నీ,బండ యాద గిరి నాగరాజు,గుర్రం అశోక్ పాల్గొన్నారు

**స్టేషన్ ఘనపూర్ ఎస్సై,వినయ్ కుమార్**



## బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంత అభివృద్ధి చెందిందో

# సిరిసిల్ల ప్రజలకు తెలుసు

- మాజీ మున్సిపల్ చెర్మన్ జిందం కళ చక్రపాణి

**సిరిసిల్ల జూన్ 22 నవభూమి బ్యూరో** ఏ ఏం సి చైర్మన్ వెలుముల స్వరూప మాట్లాడిన తీరు పద్ధతి లేకుండ ఒక మహిళ అయి ఉండి టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడి పై వ్యక్తిగత విమర్శలు చేయడం సబబేనా అని సిరిసిల్ల పాత్రికేయుల సమావేశంలో మండిపడ్డారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ..టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి కేటీఆర్ తో కలిసి ఎంతో అభివృద్ధి పనులు చేశారని నిధులు తీసుకొచ్చి ఒక నలభై సంవత్సరాల క్రితం సిరిసిల్ల ఎలా ఉండే టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సిరిసిల్ల ఎలా అభివృద్ధి చెందిందో కండ్లకు కనబడుట లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వకుండా అన్ని నూకలే యిస్తున్నదని సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి ఏమాత్రం పని చేయలేని టిఆర్ఎస్ ప్రభుత్వం అని విమర్శించడం సరికాదన్నారు. సిరిసిల్ల పట్టణంలో ఏ వాడ కెళ్ళినా అభివృద్ధి ఎవరు చేశారో ప్రతి ఒక్కరు చెప్తారని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయి నుండి కిందిస్థాయి ఉన్న ప్రతి నాయకుడు అదే రకంగా మాట్లాడుతున్నారని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలవాలని తాపత్రయమే ఉన్నది కాబట్టి ఈ రకంగా విమర్శిస్తున్నారని అన్నారు. ఇలాంటి చిల్లర మల్లర మాటలు మరొకసారి మాట్లాడితే సిరిసిల్ల పట్టణంలో తిరిగనీయమని హెచ్చరించారు. ప్రెస్ మీట్ లలో వ్యక్తిగత విమర్శలకు పోకుండా అభివృద్ధికి సహకరించాలి,కానీ తెరాస ప్రభుత్వహయాంలో ఎం అభివృద్ధి కాలేదో చూపెట్టూ టి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కలెక్టరేట్ కట్టించ్చింది కనబడటం లేదా వ్యవసాయమార్కెట్ కట్టించిది ఈరోజు నువ్వు చెర్మన్ అయి కూర్చున్న కుర్చీ టి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టిందనే విషయం తెలుసుకో,ఏఎంసీ చైర్మన్ ప్రతి మాటకు చదువుకున్న చదువుకున్న అని అర్భాటం ఆడటం కాదు ముందు గౌరవయించుడు నేర్చుకో ఒకే వార్డులో ఉన్నం ఒకరినొకరు గౌరవించుకోవాలి తప్ప వ్యక్తిగత విమర్శలకు పోవద్దని తెలిపారు. ఇవ్వాళ నేను ఏఎంసీ చైర్మన్ గా ఉన్నా అనే అహంభావంతో మాట్లాడితే బాగుండదని నీకు సంస్కారం లేకపోయినా మాకు సంస్కారం ఉన్నదని అన్నారు. ఏఎంసీ చైర్మన్ వెలుముల స్వరూప నువ్వు నేను ఇద్దరం కలిసి మూడో వార్డులో తిరుగుదాం ఇద్దరం ఒకే వార్డులో ఉన్నం కదా ఏమి అభివృద్ధి చెందలేదో వార్డు ప్రజలు సమాధానం చెప్తారని అన్నారు. మూడో వార్డులో ప్రతి వార్డుకు సీసీ కెమెరాలు,జంక్షన్లలో సెంట్రల్ లైటింగ్,సీసీ రోడ్లు,డ్రైనేజీలు,బోటులు,అభివృద్ధిచేశాం. ఒక వేళ అభివృద్ధి పై కొట్లాడుదాం అంటే కొట్లాడుదాం అంతేకానీ వ్యక్తిగత విషయాలు మాట్లాడడానికి నీకేం అవసరం అని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ జిందం







కళ అన్నారు. టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి మాట్లాడుతూ..సిరిసిల్ల పట్టణ అభివృద్ధి గురించి మాట్లాడితే బాగుండదని బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. సిరిసిల్లలోనే ఉంటున్నావ్ కదా సిరిసిల్ల పట్టణ అభివృద్ధి నీ కళ్ళకు కనిపించడం లేదా అని అన్నారు. సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి గతంలోనే నిధులుమంజూరు అయినా ప్రభుత్వ మారినందున అభివృద్ధికి నోచుకోలేకపోవడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే జాప్యం జరిగిందని అన్నారు. నువ్వు మాట్లాడే ప్రతి మాట ప్రజలందరూ చూస్తున్నారు అహంకార మాటలు మాట్లాడడం సరికాదని హితవు పలికారు. ఎంపీప్రోగ్రాం వచ్చి కొబ్బరికాయ కొట్టి సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి అభివృద్ధి కి నిధులు తీసుకొచ్చారని చెప్పడంతో నీ చదువు సంస్కారం ఏమిటో అందరికి అర్థం అయిందన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి దాతలు ఉండగా కూడ మున్సిపల్ లో బిల్లు పెట్టుకొనిడబ్బులు తీసుకున్నాడని ఆరోపణ చేశావు మున్సిపల్ లో రికార్డులు ఉంటాయి బిల్లు పెట్టినట్లయితే ముక్కు నెలకురాస్తా దీనికి ఎప్పుడు అంటె అప్పుడు ఎక్కడ అంటె అక్కడ బహిరంగ చర్చకు సిద్ధమా అన్నారు. నేను తప్పు చేసినట్లుయితే గాంధీ చౌరస్తా కానీ అంబెడ్కర్ చౌరస్తా లో కానీ ముక్కు నేలకు రాస్తాను అని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మున్సిపల్ మాజీ చైర్మన్ జిందం కళ. కల్లూరి లత. పోచవేని సత్య. అరుణ. సీమా బేగం. కుర్ర సావిత్రి. గాజుల జ్యోతి. మహమ్మద్ అస్మా. బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి. పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన రవి. అన్నారం శ్రీనివాస్. మామిడాల కృష్ణ. దూస రాజేశం. మనోజ్. అంజాద్. చిలుక ప్రసాద్. గాజుల బాలయ్య. ఎండి సత్తార్. దార్ల సందీప్. జిందం దేవదాస్. వెంగళ శ్రీనివాస్. పోరండ్ల రమేష్. తదితరులు పాల్గొన్నారు

# రవీందర్ నగర్‌లో అధ్వాన్నంగా డ్రైనేజీ వ్యవస్థ

**కాలనీవాసుల నిరసన**



**మిర్యాలగూడ నవభూమి జూన్ 22:-** పట్టణంలోని పదో వార్డు రవీంద్ర నగర్ లో డ్రైనేజ్ అధ్వాన్నంగా ఉందని వెంటనే మురికి కాలువలను నిర్మించాలని కాలనీవాసులు ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు మాట్లాడుతూ పట్టణంలోని పదో వార్డు రవీంద్రనగర్ లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందన్నారు. డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురికి నీరు రోడ్లపై వచ్చి చేరుతుందని దీని వలన కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రవీంద్రనగర్ ఏర్పడి 20 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు రోడ్లు డ్రైనేజీ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మొదటి కాలువలు లేకపోవడం కారణంగా మురికి నీరు ఇళ్ల మధ్యనే నిల్వ ఉండి తీవ్ర దుర్గంధ వెదజరుతుందన్నారు. డ్రైనేజీను మెరుగుపరచాలని గతంలో అనేకసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ఆరోపించారు. వెంటనే రవీంద్ర నగర్ లో డ్రైనేజీ కాలువలు నిర్మించాలని లేనిపక్షంలో కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు కొనతం నీరజ, మల్లేష్, మారోనీ, సిలివేరు వేణు, అన్వర్, కవిత, జ్యోతి, సునీత పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరాలయ 50వ వార్షికోత్సవ లోగో ఆవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిఎస్పి రాజశేఖరరాజు



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 22:-** పట్టణంలోని గణేష్ మార్కెట్ విగ్నేశ్వర దేవాలయ 50వ నవరాత్రి వార్షికోత్సవ వేడుకల లోగోను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు లు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ 1976లో ప్రారంభించిన గణేష్ నవరాత్రి వేడుకలను 50 ఏండ్లుగా నిరాటంకంగా కొనసాగిస్తున్న ఉత్సవకమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 5 వరకు జరిగే 50వ వార్షికోత్సవ వేడుకలు విజయవంతం కావాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. దాతలు భక్తుల సహకారంతో ప్రతి ఏటా వినూత్నమైన భారీ సెట్టింగ్ల నడుమ పట్టణంలోనే ఎత్తయిన గణేష్ ప్రతిమను ప్రతిష్ఠిస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నట్లు ఉత్సవ సమితి అధ్యక్షులు పొలశెట్టి యాదగిరి తెలిపారు. 50వ వార్షికోత్సవాల విజయవంతానికి భక్తులు దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇక్కత్ ప్రింటింగ్ చీరలను అరికట్టాలని కేంద్ర హెూం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్‌కి వినతి

**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 22** పోచంపల్లి డిజైన్లను ప్రింటింగ్ చీరలపై వేస్తూ కళాకారులకు జీవనం లేకుండా చేస్తున్న ప్రింటింగ్ను అరికట్టాలని ఆదివారం కేంద్ర హెూం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ నీ హైదరాబాదులోని ఆయన నివాసంలో జిల్లా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, బిజెపి జిల్లా చేనేత సెల్ కన్వీనర్ గంజి బసవలింగం ఆధ్వర్యంలో నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయనతో వారు మాట్లాడుతూ పోచంపల్లి చేనేత ఇక్కత్ కళను నమ్ముకుని సుమారు 70% మంది పైగా ఈ జీవనం కొనసాగిస్తున్నారని వారు తెలిపారు. కానీ గుజరాత్ సూరత్ నుండి కార్మికులు ఎంతో కళాత్మకంగా కష్టపడి రూపొందించిన డిజైన్లను ప్రింటింగ్ చీరలపై వేస్తూ వారి జీవనం లేకుండా చేస్తున్న వారు ఇక్కత్ ప్రింటింగ్ చీరను ఉత్పత్తి చేసే కంపెనీలను తొలగించే విధంగా డిజైన్లను ప్రింటింగ్ చేయకుండా అరికట్టాలని వారు ఆయనను కోరారు. దేనికైనా స్పందిస్తూ ఈ విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు పట్టణ అధ్యక్షుడు దబ్బికార్ సాహెష్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఏలె శ్రీనివాస్ ఉన్నారు.



## పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు మిడ్ డే మీల్స్ వంద రోజుల పూర్తి



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 22:–** ఆల్ లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో రైస్ మిల్లర్స్ సహకారంతో స్థానిక శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సూచనల మేరకు 100వ రోజు ఆదివారం భోజన సదుపాయం గుడిపాటి శ్రీనివాస్ అనిత, హిమాలయ పార్మ తోట వేణు మాధవ, చిదురాల శ్రీనివాస్ ల దాతృత్వం గ్రంథాలయంలో పోటీ పరీక్షల విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతాల నుంచి గ్రంథాలయంలో ప్రతిరోజు విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. గ్రంథాలయంలో చక్కగా పోటీ పరీక్షలకు సిద్ధమై ఉద్యోగాలు సంపాదించాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. గ్రంథాలయంలో ఉన్న సరస్వతి అమ్మ విగ్రహానికి లయన్స్ క్లబ్ సభ్యులు పూజలు చేసి పూలమాలలు వేసి పూజ చేశారు. అమ్మవారి ఆశీస్సులతో మంచి ఉద్యోగాలు సాధించాలని లయన్స్ క్లబ్ సభ్యులు కోరారు.

కార్యక్రమంలో మిర్యాలగూడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ఎనిగండ్ల లింగయ్య, లయన్ బిఎం.నాయుడు ట్రెజరర్, సీనియర్ లయన్ లీడర్స్ కర్నాటి రమేష్, వెంకటేశ్వర్ రావు, జెర్సీ ప్రతాప్, పాశం రవీందర్రెడ్డి, డాక్టర్ జే రాజు, గుండా రామారావు, కూటాల రాంబాబు, ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి, ,తరుణ క్లబ్ అధ్యక్షులు క్యామా వెంకటేశం, దివ్యంగ క్లబ్ అధ్యక్షులు సింగు రాంబాబు, కోల సైదులు ముదిరాజ్, శంకర్ రెడ్డి, అయితగాని సైదులు గౌడ్, బాలా శ్రీనివాస్ నాయుడు, సత్యనారాయణరెడ్డి, విజయ్ కుమార్, కిరణ్ కుమార్, ఛత్రునాయక్, ఎల్ఎన్ రెడ్డ, ముత్యాల లక్ష్మీనారాయణ, బిక్కుమళ్ళ ఆనంద్ కుమార్, గట్టు వెంకటేశ్వర్లు, సముద్రాల నాగభూషణం, గుంటూరు జనార్ధన్, గ్రంథాలయ సిబ్బంది విద్యార్థి విద్యార్థినులు, లయన్ మెంబర్స్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**పాలకుర్తి నవభూమి జూన్ 22** జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు కశిరరబోయిన కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా గ్రామ ఇంచార్జి సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి భూమా రంగయ్య, ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పులి గణేష్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ఇంచార్జి సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి భూమా రంగయ్య, ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పులి గణేష్ గౌడ్ లు మాట్లాడాతూ...రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యుత్ మోటార్ల తీగలు చోరీ

### రూరల్ పోలీసులకు ఫిర్యాదు

**మిర్యాలగూడ నవభూమి, జూన్ 22:–**మిర్యాలగూడ మండలం బొట్యానాయక్ తండా వ్యవసాయ బోరు బావుల విద్యుత్ మోటార్ల విద్యుత్ తీగెలు చోరికి పాల్పడుతున్నారని చర్యలు తీసుకోవాలని కోరుతూ బానోత్ సాగర్ రూరల్ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు. స్టార్టర్ బాక్స్ నుండి మోటార్ వరకు ఉన్న సుమారు 15 మీటర్ల విద్యుత్ తీగలను చోరీ చేశారని, తనదే కాకుండా రైతుల విద్యుత్ మోటార్ల తీగలు చోరీ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## 11వ సిపిఐ మండల మహాసభలను విజయవంతం చేయాలి




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 22** జూన్ 28న పోచంపల్లిలో నిర్వహిస్తున్న సిపిఐ మండల 11 మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ కోరారు. పురపాలక కేంద్రంలోని తాపీ పనివారుల సంఘం భవనంలో సిపిఐ మండల సర్వసభ్య సమావేశ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా 11వ మహాసభ కరపత్రికను నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తూ ఉంది సిపిఐ పార్టీ అని ఆయన తెలిపారు. పీడత పక్షాన పోరాటం చేస్తూ వారికి అండగా నిలుస్తుంది సిపిఐ పార్టీ అని ఆయన అన్నారు. కాగా ఈనెల 28న స్థానిక టై అండ్ డై ఫంక్షనల్ లో నిర్వహిస్తున్న 11వ మహాసభలను జయప్రదం చేయడానికి సిపిఐ కార్యకర్తలు, కర్షకులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి గోడల భూషణ్ గౌడ్, పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి ముసునూరి యాదగిరి, రైతు సంఘం నాయకులు సురకంటి సాయిరెడ్డి, నాయకుడు మూషం శివ, కంసాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర స్థాయి సమావేశం

### హాజరైన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్

**వీపనగండ్ల జూన్ 23 నవభూమి** హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బొలమోని దర్గేష్, చిన్నంబావి మండల ప్రధాన కార్యదర్శి నక్క సుధాకర్. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, సమాచార హక్కు చట్టం విధి విధానాలు వివరించారు. సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న అవినీతి అక్రమాలపై అధికారులను ఎప్పటికప్పుడు ప్రశ్నించి ప్రజల పక్షాన ధైర్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి మాట్లాడుతూ,,, సమాచార హక్కు చట్టం సమాజంపై బాధ్యత గల ప్రతి పౌరుడికి వజ్రాయుధం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బొలమోని దర్గేష్ మాట్లాడుతూ,,, చట్టం నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే రాష్ట్ర నాయకులను జిల్లా నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యవర్గం, రాష్ట్ర నలుమూలల నుండి వివిధ జిల్లాల ప్రధాన కార్యదర్శులు, వివిధ మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.





## మూడు కోట్ల విలువైన
# అసైన్డ్ భూములకు పంగణామాలు

- లీజు పేరుతో 60 ఎకరాల అసైన్డ్ మాయం
- సుమారు 3 కోట్ల విలువైన భూములలో తవ్వకాలు
- తమకు న్యాయం చేయాలంటూ ఆందోళన
- మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పై ఫిర్యాదు









పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు



**చేవెళ్ల, ప్రతినిధి జూన్ 22 నవభూమి):** ఊరి పెద్దమనిషి అని నమ్మితే మమ్మీనోనికి పంగనామాలు పెట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత కొన్ని రోజుల క్రితం షాబాద్ మండల పరిధిలోని పెదవేడు, పెద్ద సోలిపేట్ గ్రామాల రెవెన్యూ పరిధిలో అడ్డు అదుపు లేకుండా సాగిన అక్రమ మట్టి మాఫియా పై **'నవభూమి పత్రిక '** వరుస కథనాలతో రెవెన్యూ, పోలీస్ శాఖలు కలిసి 11 టిప్పర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. ఇంతటితో మట్టి మాఫియా కు కళ్లెం వేసినట్టయ్యింది. కాని పెదవేడు గ్రామంలో అప్పుడు జరిగిన మట్టి తవ్వకాలకు సంబంచిన వివాదం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అసైన్దారులకు నయాన భయాన ఇచ్చి పెద్ద ఎత్తున ప్రభుత్వ అసైన్ భూములలో తవ్వకాలు జరిపారని, పెదవేడు గ్రామానికి చెందిన అసైన్ పటదారులు పెదవేడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గౌండ్ల శ్రీనివాస్ గౌడ్ ఇంటిముందు టెంటు వేసి ఆందోళన నిర్వహించారు. అనంతరం తమకు న్యాయం చేయాలని షాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుచేశారు. భూమిలేని నిరుపేదల బతుకుదెరువు కోసం ప్రభుత్వం ఇచ్చేది అసైన్డ్ భూమి. ఇందులో వ్యవసాయం చేసుకొని ఆ కుటుంబం జీవనం సాగించేందుకు అన్ని విధాల హక్కులు ఉంటాయి. అనుభవించి ఫలాలు పొందడం తప్ప వాటిని విక్రయించే అధికారం సదరు రైతుకు ఉండదని రెవెన్యూలోని అసైన్డ్ చట్టం స్పష్టంచేస్తున్నది. కాని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలపార్ధిలోని పెదవేడు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 90, 147 లలో సుమారు 80ఎకరాల అసైన్డ్ భూములు మట్టిమాఫియా చేతిలోకి వెళ్ళిపోయింది. కొన్నిప్రాంతాలలో అసైన్ భూముల క్రయవిక్రయాలు జరుపుతూ పిఓటి చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. వివరాలోకి వెళితే..షాబాద్ మండలం పెదవేడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గౌండ్ల శ్రీనివాస్ గౌడ్ , అదే గ్రామానికి చెందిన వెనకబడిన షెడ్యూల్డ్ కులాలకు చెందిన బడుగులకు చెందిన వారికున్న అవసరాలను ఆసరాగా చేసుకుని మాయ మాటలు చెప్పి నయాన భయానా ఇచ్చి దాదాపు 30 మంది అసైన్ దారుల నుండి సుమారు 80 ఎకరాల అసైన్డ్ పట్ట భూములను సాగు పేరుతో లీజు తీసుకొని తీసుకుని మట్టి తవ్వకాలు జరిపాడని, తమ భూములకు నష్టపరిహారం అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆదివారం పెదవేడు గ్రామానికి చెందిన సుమారు 30 మంది అసైన్ పట్టాదారులు షాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విలేకరులతో రైతులు మాట్లాడుతూ.. పెదవేడు గ్రామానికి చెందిన లింగనొల్ల రాజు 5ఎకరాలు, హరిజన్ వీరేష్ 4ఎకరాలు, బీద కుమార్ 5ఎకరాలు, ఈదులబాయి సుధాకర్ 5 ఎకరాలు, కావలి కుమార్ 2 ఎకరాలు, విష్ణు2 ఎకరాలు, యాదమ్మ 3 ఎకరాలు ఇంకా మరికొందరి దగ్గర పెదవేడు మాజీ సర్పంచ్ గౌండ్ల శ్రీనివాస్ గౌడ్ సాగు లీజ్ పేరుతో 2021 లో ప్రభుత్వ అసైన్ భూములను తీసుకొని తమకు భయానాగా ఒక్కొక్కరికి 10 నుండి 50 వేల రూపాయలు ఇచ్చాడని, ఇంకా రావాల్సిన డబ్బులు ఇవ్వాలని అడిగితే తమపై బెదిరింపులకు పాల్పడుతున్నాడని వెల్లడించారు. సాగు పేరుతో తీసుకున్న భూములలో పూర్తిగా 80ఎకరాలలో పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు జరిపాడని, హైతాబాద్ చందనవెల్లిలోని కంపెనీలకు మట్టి అమ్ముకుని కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించాడని వారు ఆరోపించారు. ఇప్పుడు తమ భూములలో జరిగిన నష్టానికి నష్టపరిహారం ఇవ్వాలని అడిగితే, బిడ్డా.. ఎక్కువ మాట్లాడితే పిఓటి కింద మీ భూములను ప్రభుత్వానికి పట్టిస్తానని బెదిరిస్తున్నాడని అసైన్ పట్టాదారులు వాపోయారు. ఇప్పుడు మా భూములలో సాగు చేసుకోవడానికి వీలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములలో అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడ్డ శ్రీనివాస్ గౌడ్‌పై కేసు నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

## క్రీడా స్ఫూర్తికి ప్రతీక ఒలింపిక్ రన్




**మహబూబ్‌నగర్ నవభూమి:–**ఒలింపిక్ రన్ క్రీడా స్ఫూర్తికి ప్రతీక అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పాలమూరు పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ఒలింపిక్ టార్చ్ రన్‌ను జిల్లా కేంద్రంలోని ప్రధాన స్టేడియంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్న శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అక్కడి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్‌పి వెంకటేశ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మి?థున్‌రెడ్డి, డీవైఎస్‌వో శ్రీనివాస్, ఒలింపిక్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోని క్రీడాభివృద్ధికి కృషి చేయనున్నామన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా చర్యలు తీసుకోవాలని వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. రాష్ట్ర క్రీడాకారులు 2036 నాటికి ఒలింపిక్ స్థాయికి ఎదిగేలా చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు మనోహర్‌రెడ్డి, శరత్‌చంద్ర, చెన్నవీరయ్య, విలియం, సురేశ్, రాంచందర్, జగన్‌మోహన్‌గౌడ్, శారదాబాయి, వేణుగోపాల్, జియావుద్దీన్, ఉమామహేశ్వర్‌రెడ్డి, భానుకిరణ్, ఆనంద్, రఘు, సునీల్ పాల్గొన్నారు. అంతర్జాతీయస్థాయికి ఎదగాలి జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా క్రీడాకారుడు కిరణ్‌కుమార్ థాయ్‌లాండ్‌లో ఈ నెల 2 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించిన పురుషుల అండర్–23 సాఫ్ట్‌బాల్ ఆసియా కప్ పోటీల్లో పాల్గొన్న భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ సందర్భంగా స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, క్రీడా సంఘాల ప్రతినిధులు అభినందించారు.

## 'పాలమూరు - రంగారెడ్డి'కి జాతీయ హొదా కల్పించాలి

**కొల్లాపూర్, నవభూమి:–**ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన హామీల్లో భాగంగా పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హొదా కల్పించాలని అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండల పరిధిలోని పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన సర్జికల్, టన్నల్ అప్రోచ్ కెనాల్ పంప్ హౌస్ జీరో పాయింట్ ప్రాంతాలను రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యం క్రమంలో పూర్తి చేయాలని కోరారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులను మొదలు పెట్టి 15 సంవత్సరాలు గడిచినా, ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ సైతం దక్షిణ తెలంగాణలో ప్రాధాన్యం కలిగిన ప్రాజెక్టులు ఏవి చేపడుతారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకపోతే త్వరలో ఉద్యమ కార్యాచరణ మొదలు పెడతామని హెచ్చరించారు. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ 2023, సెప్టెంబర్‌లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ శాసన సభ ఎన్నికలకు ముందు ఒక మోటార్ ద్వారా నీటిని విడుదల చేసి, ఎన్నికలు ముగియగానే నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా పాలమూరు – రంగారెడ్డికి జాతీయ హొదా కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త హరి బండి ప్రసాద్ రావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రారెడ్డి, జంగారెడ్డి, శోభన్, మధుసూదన్, బాల్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసులు, కందికొండ గీత, దేశ్యానాయక్, చింత ఆంజనేయులు, పీ ఆంజనేయులు, సీపీఎం కొల్లాపూర్ మండల కార్యదర్శి శివ వర్మ, నాయకులు శ్రీనివాసులు, నరసింహ, తారాసింగ్, దే



## పేకాట స్థావరంపై దాడి.. 9మందిపై కేసు నమోదు

**వాంకిడి నవభూమి** వాంకిడి మండలం బంబారా గ్రామ శివారులో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై వాంకిడి పోలీసులు దాడులు నిర్వహించారు. వాంకిడి ఎస్సై ప్రశాంత్ కు వచ్చిన సమాచారం మేరకు తన పోలీస్ సిబ్బందితో కలసి ఆదివారం సాయంత్రం బంబారా గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 9మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.2,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు

## స్కూటీని ఢీ కొట్టిన లారీ.. యువకుడి మృతి... మరొకరికి తీవ్ర గాయాలు




**మిర్యాలగూడ నవభూమి, జూన్ 22:–** మిర్యాలగూడ పట్టణంలోని కోదాడ–జడ్చర్ల హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటీని వెనక నుండి లారీ డీ కొట్టడంతో గంధం అరుణ్ (25) అక్కడికక్కడే మరణించగా, మరో యువకుడు రామకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. వన్ టౌన్ సిఐ మోతీరామ్ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం శూన్యంపహాడ్ కు చెందిన గంధం సాల్మన్ వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. గత కొన్ని ఏళ్లుగా మిర్యాలగూడ పట్టణంలోనే నివాసం ఉంటున్నాడు. అతని చిన్న కుమారుడు గంధం వరుణ్ ఇటీవల డిగ్రీ పూర్తి చేసి గ్రూప్స్ కు ప్రిపేర్ అవుతున్నాడు. మిత్రుడు ఆటో డ్రైవర్ రామకృష్ణతో కలిసి ఆదివారం సాయంత్రం స్కూటీపై కోదాడ – జడ్చర్ల హైవేపై హాలియా వైపు వెళుతుండగా ధాన్యంలోడుతో అదే దిశలో వెళ్తున్న లారీ స్కూటీని వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో స్కూటీ నడుపుతున్న అరుణ్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మరణించాడు, మరో యువకుడు రామకృష్ణ తీవ్ర గాయాల కావటంతో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సిహెచ్.మోతిరామ్ తెలిపారు. చేతికంది వచ్చిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో అకాల మృత్యుపాలు కావడంతో ఉపాధ్యాయ దంపతులతో పాటు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు ఈ దృశ్యం చూపరులను కంటతడి పెట్టించింది.

## గంజాయి తదితర మాదక ద్రవ్యాలు దూరంగా ఉండాలని పోలీసుల అవగాహన



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 22:–** నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మిర్యాలగూడ మండలంలోని వివిధ గ్రామాల్లో మత్తు వ్యతిరేక ప్రచారాన్ని రూరల్ పోలీసులు ఆదివారం నిర్వహించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో ఆయా గ్రామాల్లో ప్రజలతో మద్యం, మాదకద్రవ్యాల, గంజాయి సేవించమని ప్రతిజ్ఞ చేయించారు. మత్తు రహిత పోలీస్ స్టేషన్ ప్రాంతంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య, ఏఎస్ఐ రాములునాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు దుద్దిల్ల శ్రీనుబాబు పర్యటన

### బైక్ ర్యాలి నిర్వహించనున్న కాంగ్రెస్ శ్రేణులు



**మహదేవపూర్, జూన్ 22 నవభూమి** టిపిసిసి కార్యదర్శిగా ఎన్నికై తొలి సారిగా మహదేవపూర్ మండలంలో దుద్దిల్ల శ్రీనుబాబు పర్యటించనున్నారని మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. టిపిసిసి కార్యదర్శి హొదాలో వస్తున్న సంధర్భంగా ఘనంగా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా బొమ్మాపూర్ క్రాస్ రోడ్ నుండి మహదేవపూర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలి నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ తెలిపారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ నాయకులు, మహిళా నేతలు, యూత్ నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## తోటపల్లి గ్రామంలో పేదల రేషన్ బియ్యంలో కోతలు

### వామ్మో రేషన్ బియ్యంలో ఎంతమోసం..?
### ప్రతి రేషన్ కార్డు 500 గ్రా. కోత
### ప్రశ్నిస్తే ఏం చేస్తారో చేసుకోండి



**కల్వకుర్తి జూన్ 22 నవభూమి న్యూస్ ప్రతినిధి:–**రేషన్ బియ్యం తూకంలో గోల్ మాల్ ఆహార భద్రత కార్డుదారులకు నెల నెల పంపిణీ చేసే రేషన్ బియ్యం తూకంలో తేడాలు ఉన్నాయి. కల్వకుర్తి మండలం తోట పల్లి గ్రామంలో.. రేషన్ డీలర్ తూకం మిషన్ పై (గోన బస్తా) వేసి 500 గ్రాములు తీయడం జరుగుతుంది. 50 కేజిల బస్తాలు 46 కేజీలు బియ్యం ఉంటున్నాయని అందుకనే తూకం మిషన్ పైన (గోన బస్తా) వేస్తున్నానని ప్రతి నెల ఈ విధంగానే చేస్తున్నానంటూ బుకాయిస్తున్నాడు. పేద ప్రజలకు అందాల్సిన ప్రజా పంపిణీ బియ్యం కోతలకు గురి అవుతున్న పట్టించుకోని అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్
సోమవారం
23 జూన్,2025

## విద్యార్థులకు స్కూల్ బ్యాగు అందించిన ఎర్రం సిద్దిరాములు దంపతులు



**చేగుంట జూన్ 23 నవభూమి:** మాసాయిపేట మండలంలోని పోతాన్ పల్లి జడ్పీహెచ్ఎస్, ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పోతాన్ పల్లి గ్రామానికి చెందిన ఎర్రం బాల్ రాజయ్య కుమారుడు ఎర్రం సిద్దిరాములు దంపతులు ఉచితంగా 180 స్కూల్ బ్యాగులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సొంత గ్రామంలో ప్రజలకు సేవలందించడం గొప్పగా భావిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు అందించడంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. పాఠశాలలో ప్రహరీ గోడ, ఉపాధ్యాయుల కొరత సమస్యలు ఉన్నట్లుగా జడ్పీహెచ్ఎస్, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాగారెడ్డి, నాగరాజు లు సిద్దిరాములు కుటుంబ సభ్యులకు విన్నవించగా వెంటనే స్పందించి, ప్రహరీ గోడ నిర్మాణానికి చేపట్టడానికి ఒప్పుకున్నారు. అనంతరం పాఠశాలలో ఒక విద్యా వాలంటీర్ ను నియమించుకోవాలని, వారికి గౌరవ వేతనాన్ని ప్రతినెలా తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఎర్రం సిద్దిరాములు, సోదరులు, వారి కుటుంబ సభ్యులు పోతాన్ పల్లి గ్రామంలో కూడా హనుమాన్, పోచమ్మ, మల్లన్న ఆలయాల నూతన నిర్మాణాలు చేపట్టి, పూర్తి చేశారు. ఎర్రం బాల్ రాజయ్య కుమారులు సిద్ధిరాములు, వారి సోదరులు గ్రామంలో చేస్తున్న సేవలకు గాను గ్రామ ప్రజలు వారి సేవా కార్యక్రమాలను కొనియాడుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాగారెడ్డి నాగరాజు, తాజా మాజీ సర్పంచ్ సంతోష సిద్దిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్, సొసైటీ డైరెక్టర్ సిద్ధిరాములు, అడవి చైర్మన్ అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, హరికిషన్ రెడ్డి, సత్యానంద్, సింధు రమేష్ తప్పెట్ల, పాఠశాలల చైర్మన్ లు హేమలత, గంగమణి, గ్రామస్తులు గబ్బుల కోటేష్, పాల్గొన్నారు.

## 'స్థానిక' ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి



**ఆలేరు, నవభూమి:**-స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నా రు. శుక్రవారం ఆలేరులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయ న మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం 18 నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో అన్ని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో కాంగ్రెసను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆలేరును కంచుకోటగా నిలపాలని అభ్యర్థించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై పార్టీ శ్రేణులు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రజాబలంతో 50 వేల మెజార్టీతో తాను ఎమ్మెల్యేగా గెలిచానన్నారు. ప్రజా వ్యతిరేకతతో ఓడిపోయిన బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయ డం శోచనీయమన్నారు. ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. ఆలేరు ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకూ తనను ఏమీ చేయలేరన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఆలేరు రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందన్నారు. ఇప్పటివరకు 3,500 ఇండ్లు, 10వేల మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశానన్నారు. చేనేత చేయూత పథకం ద్వారా మంజూరైన రూ.30లక్షల చెక్కును ఆయన అందజేశారు. కార్యక్రమంలో మద ర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాసగౌడ్, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర రాజు, ఎజాజ్, నాయకులు ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, ఎగ్గిడి యాదగిరి, సముద్రాల సత్యం, కె.సాగర్‌రెడ్డి, ఆరె.ప్రశాంత్, గంధమల్ల అశోక్, బాలరాజు, శ్రీశైలం పాల్గొన్నారు.

## పట్టపగలే తాళంవేసిన ఇంట్లో బంగారు ఆభరణాలు, నగదు చోరీ



**మిడ్జిల్, నవభూమి:**-మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలో పట్టపగలే తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. ఈ సంఘటన ప్రజ ల్లో భయాందోళనకు రేకెత్తించింది. మండల కేంద్రానికి చెందిన సమ్మ నాగరాజు ఇంట్లో శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం విరగ్గొట్టి 13 తులాల బంగారు ఆభరణాలు, రూ. 12వేల నగదు ను అపహరించుకపోయినట్లు బాధితుడు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కే సును నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఉదయం ఇంట్లో నివసించే వారు త మ వ్యక్తి గత పనులు, వ్యవసాయ కూలీ పనులకు వెళ్లి తిరిగి మధ్యాహ్నం ఇం టికి రావడంతో తాళం వేసిన ఇల్లు తలుపులు తెరిచి ఉండటం చూసిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్సై శివనాగేశ్వర్‌నా యుడు క్లూస్‌టీం బృందానికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి చోరీ జరిగిన ఇంట్లో చోరీ చేసేందుకు ఉపయోగించిన వస్తువుల ఆనవాళ్లను సేకరించారు. వి షయం తెలుసుకున్న డీఎస్పీ రమాణారెడ్డి, జడ్చర్ల రూరల్ సీఐ నాగర్జునగౌడ్ లు చోరీ జరిగిన ఇంటిని పరిశీలించి, అక్కడే ఉన్న క్లూస్ టీం, స్థానిక పోలీసుల తో మాట్లడారు. పూర్తి స్థాయి విచారణ చేపట్టి చోరీకి పాల్పడిన వ్యక్తులను గు ర్తించి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఇప్ప టికే పోలీసులు చోరీ పాల్పడిన వ్యక్తులను పట్టుకునేందుకు ప్రయత్నాలను ము మ్మరం చేశారని వారు అన్నారు.

## నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్సీ

**కాగజ్‌నగర్, నవభూమి:**- నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్ తెలిపారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలో పలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు. ప్రతీ నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.దహెగాం: ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదలకు వరం అని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. శనివారం దహెగాం మండలంలోని కోత్మీర్, రాళ్లగూడ, ఇట్యాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇళ్లలేని నిరుపేదలు దళారులను నమ్మి మోస పోవద్దని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సురేష్ జయలక్ష్మి, టి.శ్రీరామారావు, గంగమ్మ బ్రాహ్మయ్య, శ్రీనివాస్, రమేష్, ఎంపీడీఓ అల్బర్ట్ పాల్గొన్నారు.




# ఆకాశంవైపు ఆశగా..



**యాదాద్రి నవభూమి:**-వరుణుడి కరుణ కోసం అన్నదాతలు నిరీక్షిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ఆరంభమై నెల రోజులు కావొస్తున్నా ఒక్క వాన కూడా సరిగా కురవకపోడంతో ఆకాశంవైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే నాటిన విత్తనాలకు చినుకమ్మ స్పర్ష తగిలితేనే మొలకెత్తే అవకాశాలున్నాయి. లేకపోతే విత్తనాలు ఎండిపోయి రైతులకు నష్టం వాటిల్లనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పంటల సాగుపై రైతులు సందిగ్ధంలో పడ్డారు.వానాకాలంలో నైరుతి రుతుపవనాలు నిర్ణీత సమయం కంటే ముందుగానే కేరళను తాకాయి. రోహిణి కార్తెలోనే చిరుజల్లులతో కూడిన వర్షాలు కురిశాయి. జూన్ రెండో వారంలోగా విస్తారం గా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. అయితే వర్షాలు విస్తారంగా కురవకపోవడంతో పంటల సాగుపై రైతులు సందిగ్ధంలో పడ్డారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా లో అక్కడక్కడ ఓ మోస్తారు వర్షా లు కురిసి ఆశలు చిగురింపజేసి నా, పూర్తిస్థాయిలో కురవకపోవడంతో సందిగ్ధం నెలకొంది. మెజార్టీ మండలాల్లోనూ సాధారణకంటే తక్కువగా వర్షపాతం నమోదైంది. కేవలం కొన్ని మండలాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో వానాకాలంలో ఇప్పటివరకు సాధారణంగా 70.1 మి.మీ.ల వర్షపాతానికి 49.6 మిల్లీమీటర్ల వర్షపాతం, సూర్యాపేట జిల్లాలో 62.9 మి.మీ.లకు కేవ లం 15.6 మి.మీ.లు నల్లగొండ జిల్లాలో 64.9 మి.మీ. ల వర్షపాతానికి 43.0 మి.మీ.ల వర్షపాతం నమోదైం ది. మే నెలాఖరు, జూన్‌లో కురుస్తోన్న ఓ మోస్తారు వర్షంతోపాటు చిరుజల్లులకు పలుచోట్ల రైతులు వరి, పత్తి, మొక్కజొన్న, కందులు, మినుములు, జొన్న, తదితర విత్తనాలను వేయడంతోపాటు వరి నారు మళ్లను కూడా పోశారు. వానాకాలం అదును దాటుతున్నప్పటికీ ఆశించినస్థాయిలో వర్షాలు కురవలేదు. వరుణుడు ముఖం చాటేయడంతో జిల్లాలో ఎండలు మండుతున్నాయి. ముందస్తు తొలకరి జల్లులకు విత్తనాలు విత్తుకున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో వానాకాలం సీజన్ అనుభవం దృష్ట్యా విత్తనా లు వేసేందుకు రైతులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. వర్షాలు ముందస్తుగా మురిపించి, ఆ తర్వాత రైతులను ఏడ్పిస్తాయా? అని రైతులు ఆలోచనలో నిమగ్నమయ్యారు. విత్తనాలు పొలాల్లో వేసిన పక్షం లో మొక్కలు పెరిగి..., పొలాల్లో మొలిచినా మొక్కలు ఎండిపోయే ప్రమాదముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సీజన్‌లో భారీ వర్షాలు కురిస్తేనే పెద్దఎత్తున పంటల సాగుచేసే యోచనలో ఉన్నారు.చెరువుల్లోకి చుక్కనీరు చేరని వైనం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ వర్షాలు కురవకపోవడంతో చెరువులు, కుంటల్లోకి నీరు చేరలేదు. భూగర్భజలాలు కూడా అంతంత మాత్రంగానే పెరిగాయి. ఈ నేపథ్యంలో వరి నారు నాటితే నీరు లేక ఎండిపోయే ప్రమాదం ఉంది. దీంతో నారుమళ్లు ఎరువులు సిద్ధం చేసుకుని, భారీ వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మేఘాలు దట్టంగా కమ్ముకుంటున్నాయే తప్ప పెద్దగా వర్షాలు కురవడంలేదు. చిరుజల్లులకే పరిమితమవుతోంది. రెండు మిల్లీ మీటర్ల నుంచి ఐదు మిల్లీమీటర్ల వర్షపాతం కురుస్తుంది. కనీసం సెంటీమీటరు వర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓ మోస్తారు వర్షాలు కురుస్తున్నప్పటికీ, గ్రామీణ మండలాల్లో చిరుజల్లులకే పరిమితమవుతుంది. చెరువులు, కుంటల్లోకి చుక్కనీరు కూడా చేరలేదు. దీంతో వర్షం జాడ లేక రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. జిల్లాలో జూలై నెలాఖరు వరకు ఖరీఫ్ సీజన్ ఉంటుందని, జొన్న, పత్తి, మొక్కజొన్న తదితరుల పంటలు వేసుకోవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు వెల్లడిస్తున్నారు. ఈ వారం రోజుల్లోగా విస్తారంగా వర్షాలు కురిస్తేనే రైతులు కరువు నుంచి గట్టెక్కే అవకాశముంది.నెలరోజులు కావొస్తున్నా..ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలరోజులు పూర్తయిం ది. ఈసారి వాతావరణశాఖ ప్రకటించినట్టుగానే ముందస్తుగా వర్షాలు కురిసినప్పటికీ, ఆశించిస్థాయిలో వర్షాలు పడలేదు. పలు మండలాల్లో సాధారణం కం టే తక్కువగా వర్షపాతం నమోదైంది. పలు ప్రాం తా ల్లో తొలకరి వర్షాలకు పత్తి, మొక్కజొన్న, వరి, పెసర, విత్తనాలు నాటారు. అవన్నీ కూడా మొలకలు వచ్చా యి. వర్షాలు ముఖం చాటేయడంతో మొక్కలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. బోర్లుబావులు ఉన్న రైతులు పొలాలు తడిపేందుకు తిప్పలు పడుతున్నారు. నీటి సౌకర్యంలేని రైతులకు వర్షం కురిస్తేనే పంటలకు ప్రాణం అన్నట్టుగా పరిస్థితి ఏర్పడింది. ఎండల తీవ్రత ఉన్నప్పటికీ, సాయంత్రంవేళ ఆకాశం మేఘావృతమవుతుండడంతో వర్షం కురుస్తుందని ఎదురుచూస్తున్న రైతులకు నిత్యం నిరాశే ఎదురవుతోంది.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వర్షాభావ పరిస్థితి..ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సీజన్‌లో భారీ వర్షాలు కురవలేదు. దీంతో అన్ని మండలాల్లోనూ వర్షాలకోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట జిల్లాలో తక్కువగా వర్షపాతం నమోదైంది. జిల్లాలోని 23 మండలాల్లోనూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో ఈ సీజన్‌లో ఇప్పటివరకు 62.9 మి.మీ.ల వర్షపాతానికి కేవలం 15.6 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ సాధారణంకంటే 75శాతం మేరకు వర్షపాతం తక్కువగా నమోదైంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో వానాకాలం సీజన్‌లో ఇప్పటివరకు 70.1 మి.మీ.ల వర్షపాతానికి 49.6 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. జిల్లాలోని 17మండలాలకు గానూ... ఆత్మకూరు(ఎం), చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి, సంస్థాన్‌నారాయణపురం, తుర్కపల్లి, రాజాపేటలో సాధారణ వర్షపాతం నమోదైంది. మిగతా మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. నల్లగొండ జిల్లాలో సాధారణంగా 64.9 మి.మీ.ల వర్షపాతానికి 43.0 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో 31 శాతం వర్షపాతం తక్కువగా నమోదైంది. జిల్లాలో మొత్తం 33 మండలాలకు కొండమల్లేపల్లి, దేవరకొండ, గుండ్లపల్లి, చందంపేట, గట్టుప్పల్, మర్రిగూడ, చింతపల్లి, చిట్యాల, నకిరేకల్ మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. మిగతా మండలాల్లో సాధారణంకంటే తక్కువగా వర్షపాతం నమోదైంది.వర్షం కోసం ఎదురుచూస్తున్నాం : శ్రవణ్‌కుమార్‌రెడ్డి, రైతు, సీతారాంపూర్ వానాకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. భారీగా వర్షాలు కురిస్తేనే పంటలను సాగుచేసే అవకాశం ఉంది. సాధారణ వర్షపాతం కంటే తక్కువగా నమోదైంది. చెరువులు, కుంటల్లోకి నీరు చేరలేదు. దీంతో భూగర్భజలాలు పెరగలేదు. వ్యవసాయ బోర్లలోనూ నీరు అంతగా చేరలేదు. వేసవిలో మాదిరిగానే నీరు వస్తోంది. వరి నాటు వేసేందుకు సిద్ధం చేసుకుంటున్నాం.

# ఆశలు గల్లంతు..

**సిరిసిల్ల నవభూమి:**-నిరుద్యోగులకు ఆర్థికంగా చేయూతనందించే సంకల్పంతో ప్రభుత్వం శ్రీకారం చుట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి బ్రేకులు పడ్డాయి. ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతీ యువకుల ఆశలు ఒక్కసారిగా గల్లంతయ్యాయి. మార్చి, ఏప్రిల్‌లో రాజీవ్ యువ వికాసం పథకానికి యువతీ యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తారని హడావుడి చేశారు. తీరా పథకం అమలుకు ఆకస్మికంగా బ్రేక్ వేశారు. స్థానిక ఎన్నికల తర్వాతనే ముందుకు వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన జాబితాను సిద్ధం చేసిన పథకం వాయిదా పడడంపై నిరుద్యోగ యువతీ యువకుల్లో అయోమయం ఏర్పడింది.రూ 50వేల నుంచి రూ 4 లక్షల వరకు...రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుపేద, మధ్య తరగతి యువతకు ఉపాధి కల్పించేందుకు రూ 50 వేల నుంచి 4 లక్షల వరకు రుణాలు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందు కోసం యువత నుంచి దరఖాస్తులు అహ్వానించి లబ్ధిదారులను ఎంపిక ప్రక్రియ చేపట్టింది. రాజీవ్ యువ వికాసంతో ఉపాధిపై ఆశలు పెట్టుకున్న నిరుద్యోగులకు సిబిల్ స్కోర్ అడ్డుగా మారింది. డిప్యూటీ సీఎం రాజీవ్ యువ వికాసానిని సిబిల్ స్కోర్ అవసరం లేదని ప్రకటనలు చేసినా ప్రభుత్వ మార్గదర్శకాలు బ్యాంకర్లకు చేరకపోవడంతో సిబిల్ స్కోర్ చిక్కుముడి అలాగే ఉండిపోయింది. బ్యాంకర్లు ఏటువంటి రుణాలు ఇవ్వాలన్నా మొదట సిబిల్ స్కోర్‌ను ప్రామాణికంగా తీసుకుంటారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు బ్యాంక్‌లకు వెళ్లిన తరువాత సిబిల్ స్కోర్ యువతకు నిరాశ మిగిలిస్తోంది. ఆధార్, సెల్‌నంబర్‌లు జత చేయడంతో రుణాల ప్రక్రియ కొంత అయోమయంగానే మారింది. రాజీవ్ యువ వికాసం పథకంలో రూ 50 వేలు, రూ లక్ష, రూ 2 లక్షల నుంచి రూ 4 లక్షల రుణాలు అందిస్తుండగా, రూ 50 వేల వరకు వంద శాతం సబ్సిడీ రాయితీ, రూ 50 నుంచి రూ లక్ష వరకు 90 శాతం సబ్సిడీ రాయితీ కాగా, పది శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుంది. రూ లక్ష నుంచి రూ 2 లక్షల వరకు 80 శాతం రాయితీ, 20 శాతం రుణం, రూ 2 నుంచి 4 లక్షల వరకు 70 శాతం సబ్సిడీ 30 శాతం రుణంగా అందించనున్నారు. ప్రభుత్వం అందించే యూనిట్లలో పౌల్ట్రీ, బ్యాగుల తయారీ, కొబ్బరి బొండాల దుకాణాలు, బ్యాంగిల్ స్టోర్, డెయిరీ ఫాం, ఎలక్ట్రికల్, మినీ సూపర్ బజార్, స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్, గొర్రెలు, సెలూన్, బ్యూటీపార్లర్, హార్డ్‌వేర్, మెడికల్ దుకాణాలు.. ఇలా పలు యూనిట్లను నిర్ణయించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాత్రం అర్హులైన వారికి ఆర్థిక వికాసంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందించడానికి సిద్ధమైనా తాత్కలికంగా నిలిచిపోయింది.జిల్లాలో 7121 మంది ఎంపిక..రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి 36,819 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఎస్సీ కార్పొరేషన్‌కు 8,865 దరఖాస్తులు, ఎస్టీ కార్పొరేషన్‌కు 1,943 దరఖాస్తులు, బీసీ కార్పొరేషన్‌కు 23,243 దరఖాస్తులు, మైనార్టీ కార్పొరేషన్‌కు 1,606 దరఖాస్తులు, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్‌కు 39 దరఖాస్తులు, ఈబీసీ దరఖాస్తులు 1,123 వచ్చాయి. దరఖాస్తులను మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో పరిశీలించారు. జిల్లాలో 7,680 యూనిట్లకు రుణాల పంపిణీ లక్ష్యం కాగా, 7,121 మంది అర్హులను ఎంపిక చేశారు. రూ 50 వేల వరకు 2,464 యూనిట్లకు 2,148 మంది అర్హులుగా గుర్తించారు. రూ 50 వేల నుంచి లక్ష వరకు 1,876 యూనిట్లకు 1,771 మంది అర్హులు, రూ లక్ష నుంచి రూ 2 లక్షల వరకు 1,642 యూనిట్లకు 1,587 మంది అర్హులుగా రూ 2 నుంచి రూ 3 లక్షల వరకు 372 యూనిట్లుకు 372 మంది అర్హులు, రూ 2 లక్షల నుంచి రూ 4 లక్షల వరకు 941 యూనిట్లకు 924 మంది అర్హులు, రూ 3 లక్ష లనుంచి రూ 4 లక్షల వరకు 308 యూనిట్లకు 308 మంది అర్హులు 43 బోర్‌వెల్ యూనిట్లకు 8 మంది అర్హులు. ఎనర్జీ ఓఆర్‌సీ 32 యూనిట్లకు ఇద్దరు అర్హులు, సోలార్ ప్యానెల్ ఫర్ బోర్‌వెల్‌కు 2 యూనిట్లకు ఒక్కరు అర్హులుగా గుర్తించారు. యవ వికాసం పథకం ఎప్పుడు అమలులోకి వస్తుందా అని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు.



## హెచ్‌ఎండీఏ నిధులతో అభివృద్ధి పనులు



**భూదాన్‌పోచంపల్లి, నవభూమి:**-భువనగిరి నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులకు హెచ్‌ఎండీఏ ద్వారా రూ.56 కోట్ల నిధులు కేటాయించిన సీ ఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. భూదాన్‌పోచంపల్లి మునిసిపాలిటీకి రూ.7.9 కోట్లు, మండలానికి రూ.9.10కోట్లు హెచ్‌ఎండీఏ నిధులు కేటాయించగా, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడా రు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గం మొత్తానికి రూ.12కోట్లు కేటాయించడం గగనమైందని, ప్రజాపాలన-ప్రగతిబాట కార్యక్రమం ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి ఈ నియోజకవర్గంలో నిధుల వరద పారించారని, దీంతో భువనగిరికి మహర్దశ కలుగనుందన్నారు. భువనగిరి నియోజకవర్గం పరిధిలో చేపట్టే హెచ్‌ఎండీఏ ని?ధుల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమాన్ని భూదాన్‌పోచంపల్లి మండలం నుంచి ప్రారంభించుకుంటున్నట్లు తెలిపారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం లో కేసీఆర్ మోసపూరిత మాటలతో కాలం గడిపారే తప్ప ఒక్క డబుల్‌బెడ్ రూం ఇల్లు ఇవ్వలేదన్నారు. మూసీ ప్రక్షాళన కోసం పాదయాత్ర చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిచ్చి అధిక నిధులు కేటాయించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అందరూ అభినందించాలన్నా రు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ను గెలిపించుకుని అభివృద్ధికి బాటలు వేయాలన్నారు.నేతన్నకు భరోసా, థ్రిఫ్ట్ స్కీం కింద మంజూరైన రూ.81,63,200 చెక్కులను కార్మికులకు అందజేశారు. ప్రభుత్వం చేనేత రంగానికి చేయూతనిస్తూ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెచ్‌ఎండీఏ నిధులతోపాటు మంత్రి సీతక్క ద్వారా మరో రూ.40 కోట్ల నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అనంతరం పోచంపల్లి మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో చేనేత, జౌళీశాఖ ఏడీ శ్రీనివాసరావు, హెచ్‌ఎండీఏ అధికారులు ఈఈ ధన్‌మోహన్, ఏఈ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, తహసీల్దారు పి.శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్రనేత తడక వెంకటేష్, మండల అధ్యక్షుడు పాక మల్లేషయాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కార్యదర్శులపై 'పంచాయతీ' భారం

**భూపాలపల్లి/మహాముత్తారం జూన్22 నవభూమి:** రాష్ట్రంలో గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పల్లెలకు రావలసిన నిధులు ఆగిపోయాయి. దీంతో పంచాయతీల నిర్వహణ భారం కార్యదర్శులపై పడింది. నిధులు లేక పల్లెల్లో అభివృద్ధి పనులు చేసే పరిస్థితి లేదని వాపోతున్నారు. పారిశుద్ధ్య పనులు, తాగునీటి సరఫరా, ట్రాక్టర్ మెయింటెనెన్స్, డీజిల్, ట్యాంకుల క్లోరినేషన్, బ్లీచింగ్, మోటార్ల రిపేర్ లాంటి పనులకు సెక్రటరీలు తమ జేబులోంచి ఖర్చు చేయాల్సి వస్తున్నది. ఇక సిబ్బంది విషయానికి వస్తే సకాలంలో వారికి వేతనాలు చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలియజేశారు. గ్రామ పరిశుభ్రతల అభివృద్ధిలో గ్రామపంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతగానో ఉంటుంది, అయితే చాలీచాలని వేతనంతో గ్రామానికి సేవలు చేస్తున్న సిబ్బందికి నెల నెల జీతాలు చెల్లించకపోవడంతో వారి పరిస్థితి అత్యంత దయానియంగా మారింది. పంచాయతీల నిర్వహణలో కార్యదర్శులు పడుతున్న ఇబ్బందులను తొలగించి వారిపై ఉన్న భారాన్ని తగ్గించాలని కోరుతున్నారు. వర్షాకాలం గ్రామాల్లో రైతులు వ్యవసాయం చేయడానికి చేనులకు పోవడానికి రోడ్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతుల రాకపోకలకు అనుగుణంగా దారిపై మట్టి ఉపయోగించడానికి కూడా గ్రామపంచాయతీలో నిధులు లేకపోవడం పట్ల ప్రజలు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించి పంచాయతీలకు కొన్ని నెలలుగా విడుదల కానీ గ్రాంట్ ను వెంటనే విడుదల చేయాలని పంచాయతీల నిర్వహణలో పల్లెల అభివృద్ధికి పాటుపడాలని ప్రజలు కోరుతున్నారు.







## యోగాతో శారీరక, మానసిక ప్రశాంతత




**ఆసిఫాబాద్, నవభూమి:-** ప్రతీ రోజు యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ప్రశాంతత పొందవచ్చని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, జిల్లా అధికారులు, ఉద్యోగులతో కలిసి హాజరై యోగాసనాలను సాధన చేశారు. పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్పీ చిత్తరంజన్, డీఎస్పీ రామానుజం, పోలీసులు అధికారులు, సిబ్బంది పాల్గొని యోగా ఆసనాలు వేశారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి యువరాజ, కోర్టు సిబ్బంది పాల్గొని యోగా ఆసనాలు వేశారు. ఆసిఫాబాద్ స్పెషల్ సబ్ జైలులో యోగా శిక్షకుడు దొడ్డె ఫైటింగ్‌తో యోగా ఆసనాలను వేయించారు. కార్యక్ జైలు సూపరింటెండెంట్ ప్రేంకుమార్, సిబ్బంది పాల్గొన్నారు. సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో బీజేపీ సీనియర్ నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావు పాల్గొని విద్యార్థులతో యోగా ఆసనాలను వేయించారు. పట్టణంతో పాటు మండలంలో వివిధ పాఠశాలలు వసతి గృహాలు, గురుకులాల్లో యోగా.

## గూడులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు



**దండేపల్లి నవభూమి:-** గూడలేని నిరుపేదలందరికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని, అర్హులైన పేదలు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని గృహ నిర్మాణ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బన్సీలాల్ కోరారు. గురువారం దండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ఎంపీడీవో ప్రసాద్‌తో కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బన్సీలాల్ మాట్లాడుతూ ప్రభుత్వం చూపించిన కొలత ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణ దశలోనే ఇంటి విస్తీర్ణం, ఏయే విడతలో డబ్బులు ఏవిధంగా వస్తాయో ముందే వారికి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జేఈర్ ప్రసాద్, ఎంపీవో విజయప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన జన్నారం: మండలంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని హౌజింగ్ పీడీ బన్సీలాల్ సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులతో సమావే శం నిర్వహించారు. అనంతరం మండలంలోని కామనపల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇళ్లను నిర్మాణాలను పరిశీలించాలన్నారు. బిల్లులపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో షరీఫ్, ఏఎంసీ చైర్మన్ లక్ష్మీనారాయణ, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఉంటాం



**చారకొండ,నవభూమి:-**హైకోర్టు ఆదేశాల మేరకు మం డలంలోని సిరసనగండ్ల పంచాయతీలోని అయోధ్యనగర్‌లో నిరుపేదల కు చెందిన 33 మంది ఇళ్లను అధికారులు నేల మట్టం చేయడంతో రో డ్డుపాలు అయిన బాధితులకు సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి పా దాల సాక్షిగా అండగా ఉంటామని అచ్చంపేట, కల్వకుర్తి మాజీ ఎమ్మె ల్యేలు గువ్వల బాలరాజు, గుర్క జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం అయోధ్యనగర్ (గుట్ట)లో నేలమట్టమైన ఇళ్లను వారు పరిశీలించి బాధి తులను పరామర్శించారు. ఇళ్లు కోల్పోయిన బాధితులు వారి ముందు త మ గోడును వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేంవంత్‌రెడ్డికి జన్మనిచ్చిన గడ్డ ఆపదలో ఉంటే కనీసం పరామర్శించి, ఓదార్చక పోవడం బాధాకరమని అన్నారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తక్షణమే పునరావాసం కల్పించి ఆదుకోవాలని అన్నారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు సిరసనగండ్ల మాజీ సర్పంచులు యా తం శ్రీనివాసులు, యాతం శారద తన సొంత పొలంలో ఇళ్ల స్థలాలు కే టాయించి మరో ఆయోధ్యనగర్‌గా ఏర్పాటు చేసుకొంటామని ముందుకు రావడంతో వారు అభినందించారు. బాధితుల ఇంటి నిర్మాణాలకు రూ. రెండు లక్షలు ఇస్తామని వారు హామీ ఇచ్చారు. అదేవిధంగా బాధితులకు నిత్యవస సరకులకు రూ. 2 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మునిసిపల్ మాజీ చైర్మన్ యడ్మ సత్యం, మన తెలంగాణ బీసీ మహా సభ వ్యవస్థాపకుడు కొమ్ము శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎదిరే రవిందర్, మాజీ జడ్పీటీసీలు పగడాల రవికుమార్, రాంబాబు,మాజీ ఎంపీటీసీ ల క్ష్మణ్‌నాయక్, నాయకులు సలీం, రామ కృష్ణ, రమేష్, కమలాకర్, శ్రీశైలం, మోహన్‌రెడ్డి, కేశమోని మధు, చండీ శ్వర్‌గౌడ్, మహేష్‌గౌడ్, కొండల్, రాంలాల్, సరిరాం నాయక్‌పాల్గొన్నారు.ఆలయ చైర్మన్, అర్చకుల దిష్టి బొమ్మల దహనం తమ ఇళ్లు కూల్చివేతకు కారణమైన సిరసనగండ్ల సీతారామచంద్రస్వా మి ఆలయ చైర్మన్ ధేరం రామశర్మతో పాటు ఆలయ అర్చకులు ధేరం మురళీదర్ శర్మ, ధేరం లక్ష్మణశర్మ, మేనేజర్ నిరంజన్ దిష్టి బొమ్మలను బాధితులు చెప్పుల దండలు వేసి అయోధ్యనగర్ (గుట్ట) ప్రధాన రహదారిపై దహనం చేశారు. నిరసన వ్యక్తం చేశారు.

## తెలంగాణలో అమానుష ఘటన.. బాబోయ్ మరీ ఇంత దారుణమా

**వికారాబాద్ నవభూమి:-**పరిగి మండలం రాపోలు గ్రామంలో దారుణ హత్య జరిగింది. నిన్న(సోమవారం) అర్ధరాత్రి తల్లి, కొడుకులపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో గండు నర్సమ్మ(60) అనే మహిళ అక్కడికక్కడే మృతిచెందగా.. కొడుకు రాజేందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ప్రస్తుతం రాజేందర్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. అతడు పూర్తిగా కోలుకోవాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పరిగి మండలానికి చెందిన రాపోలు గ్రామంలో గుండు నర్సమ్మ కుటుంబం నివసిస్తోంది. అయితే సోమవారం అర్ధరాత్రి తల్లి నర్సమ్మ, కొడుకు రాజేందర్ నిద్రపోతున్న సమయంలో వారి ఇంట్లోకి కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి వారిపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో నర్సమ్మ తలకు బలమైన గాయాలు అవడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందగా.. ఆమె కొడుకు రాజేందర్‌కి తీవ్ర గాయాలయ్యాయి. వారిపై రాళ్లు, కట్టెలతో దుండగులు అమానుషంగా దాడి చేశారు. ఈ హత్య ఘటన రాపోలు గ్రామాన్ని తీవ్ర విషాదంలో ముంచింది. రాజేందర్‌కు ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఇతర వైద్య కేంద్రానికి రిఫర్ చేశారు.

## సొరంగం పనులు
# చేపట్టేందుకు ఎన్‌జీఆర్ఐ సర్వే

**దోమలపెంట, నవభూమి:-** శ్రీశైలం ఎడమ గట్టు సొరంగం కాలువ (ఎస్ఎల్‌బీసీ) పనులు జరుగుతున్న క్రమంలో ఫిబ్రవరి 22 పైకప్పు కూలి సరిగ్గా నాలుగు నెలలు అవుతున్నది. సొరంగ ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు దేశ విదేశాలు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి రోజుకు 800 మంది 60 రోజులు శ్రమించి ఇద్దరు కార్మికుల మృతదేహాలను వెలికి తీశారు. మిగతా ఆరుగురిని ప్రస్తుతానికి బయటకు తీయడం కష్టసాధ్యమని భావించిన ప్రభుత్వం మృతుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షల పరిహారం అందించారు. 14వ కిలో మీటర్ ప్రాంతంలో పైకప్పు కూలిన 50 మీటర్ల ప్రాంతం అత్యంత ప్రమాదకరంగా వివిధ సర్వే సంస్థలు సూచించడంతో అక్కడ ఎటువంటి పనులు చేపట్టకుండా నిషేధిత ప్రాంతంగా గుర్తించి ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. ప్రస్తుతానికి జేపీ కంపెనీ సిబ్బంది ఊట నీటిని నిరంతరాయంగా కృష్ణానదిలోకి తరలిస్తున్నారు.టన్నెల్ పనులు కొనసాగేందుకు టెక్నికల్ కమిటీ ఇన్‌లెట్-1 దోమలపెంట నుంచి 14వ కిలో మీటర్ దగ్గర శిథిలాలు కూలి పడటంలో పెద్ద ప్రమాదం సంభవించింది. ఇక ముందు సొరంగాన్ని తొలిచేందుకు డీబీఎం పద్ధతి అవలంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సొరంగ మార్గం 44 కిలో మీటర్లు అంతా కూడా అమ్రాబాద్ అభయారణ్యంలో ఉన్నందున తప్పనిసరి అటవీ శాఖ అనుమతులు ఉంటే తప్పా పనులు ముందుకు సాగవు. కనుక తవ్వకాల పనులు ముందుకు సాగేందుకు పర్యావరణ అనుమతులు పొందేందుకు ప్రభుత్వం గత రెండు నెలల క్రితం 12 శాఖలకు చెందిన అధికారులతో టక్నికల్ కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో ఎన్‌డీఆర్ఎఫ్, సీఎస్ఐఆర్, జీఎస్ఐ, ఎన్‌సీఎస్, ఆర్మీ, పీసీసీఎఫ్, డిజాస్టర్ మెనేజ్‌మెంట్, ఎస్‌డీఆర్ఎఫ్, సీడీవో, కలెక్టర్, ఎస్పీ, ఎస్ఎల్‌బీసీ చీఫ్ ఇంజనీర్, అనుసంధానంగా మరికొన్ని ఇతర శాఖలు పని చేయనున్నాయి. ఈ పనులను రాక్ మెకానిక్ చీఫ్ సైంటిస్టు మైథాని సూచనల చేరకు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది.జూలైలో ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే మిగిలిన 9.53 కిలో మీటర్ల సొరంగపు పనులు పూర్తి చేసేందుకు డీబీఎం పద్ధతిలో సొరంగాని తవ్వేందుకు టెక్నికల్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ప్రస్తుతం సొరంగం ప్రమాదం జరిగిన 14వ కిలోమీటర్ ప్రదేశం భూమిపైభాగం నుంచి 469 మీటర్ల లోతులో సొరంగంలో శిథిలాలు



కూలిపోయాయి. గతంలోనే ఇక్కడ 13.5 కిలో మీటర్ నుంచి 15వ కిలో మీటర్ వరకు భూమి పొరలలో బురదమట్టి, కొండ రాళ్లు, నీటి ప్రవాహం ఉన్నట్లు ఎన్‌జీఆర్ఐ, జీఎస్ఐ, ఎన్‌సీఎస్ సంస్థలు ప్రాథమిక నివేదిక ప్రభుత్వానికి అందించారు. ఇక ముందు ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా అధ్యయనం చేసేందుకు జూలై మూడో వారంలో హెలికాప్టర్ ద్వారా ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వేను చేసేందుకు పూనుకున్నది. ప్రమాదం జరిగిన ప్రాంతం తాటిగుండాల, టేకుల సారువ, కుడితి పెంట, పొక్కటిరేగుపెంట, బీకే తిర్మాలాపూర్, వంకేశ్వరం రాముని సెల, నాగేశ్వరం బండల ప్రాంతాల్లో హెలికాప్టర్ సర్వే సేసేందుకు ముందస్తుగా ఎన్‌జీఆర్ఐ, ఇరిగేషన్ శాఖ, అటవీశాఖ అధికారులు నల్లమల అటవీ ప్రాంతంలో సర్వే ఫాయింట్లను గుర్తిస్తున్నారు. ప్రస్తుతం సేర్వే చేయాల్సిన ప్రాంతం అంతాకూడా కొండలు, లోయలు, దట్టమైనా అటవీ ప్రాంతం ఉన్నందున భూమి నుంచి నడుచుకుంటూ సర్వే చేయడం కష్టంగా ఉంటుందని, అందుకు హెలికాప్టర్ సహాయంతో సర్వే చేయనున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.అమ్రాబాద్ అభయారణ్యంలోనే..శ్రీశైలం ఎడమ గట్టు సొరంగపు పనులు జరుగుతున్న 44 కిలో మీటర్లు పూర్తిగా అమ్రాబాద్ అభయారణ్యం పరిధిలో ఉన్నందున పర్యావరణం, అటవీశాఖ అనుమతులు పొందేందుకు ప్రధానంగా ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే రిపోర్టు ప్రదానం కానుంది. ఎన్‌జీఆర్ఐ, జీఎస్ఐ సంస్థలు ఇచ్చే నివేదిక అనంతరం డీబీఎం పద్ధతిలో సొరంగం తవ్వేందుకు కేంద్రం నుంచి అనుమతులు వస్తాయని అటవీశాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**వాంకిడి, నవభూమి:-** శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవా లని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ పోలీసు అధికారులకు సూచించారు. శనివారం వాంకిడి పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీ సు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశు భ్రం గా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవనంతరం పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. పోలీసు స్టేషన్‌లో పని చేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఆయన వెంట సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రశాంత్, సిబ్బంది ఉన్నారు.లింగాపూర్: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల తో పోలీసు సిబ్బంది మర్యాదగా మెలగాలని ఏఎస్పీ చిత్తరంజన్ సూచించారు. మండల కేంద్రంలోని పోలీ స్‌స్టేషన్‌ను ఏఎస్పీ శనివారం తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే



పరిష్కరించారలని, పోలీసు సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణతో పాటు శారీరకంగా దృఢంగా ఉండాలన్నారు. గ్రామాల్లో సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ రికార్డులను, పోలీసు సిబ్బంది పరికరాలను పరిశీలించా రు. ఏఎస్పీ వెంట జైనూర్ సీఐ రమేష్, ఎస్ఐ గంగన్న, సిబ్బంది ఉన్నారు.

# నిబంధనలు బేఖాతరు

**పెద్దపల్లి నవభూమి:-**జిల్లా విద్యా శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్న అధికారికి జిల్లా విద్యా శాఖాధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించకుండా కరీంనగర్ జిల్లా విద్యాశాఖలో పని చేసే అసిస్టెంట్ డైరెక్టర్‌ను సుదీర్ఘ కాలంగా ఇక్కడ డీఈవోగా కొనసాగించడంలో ఆంతర్యమేమిటని విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. సదరు అధికారిని డీఈవో బాధ్యతల నుంచి తప్పించాలని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఈ నెల 3న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే సమగ్ర శిక్షలో అకౌంట్స్ ఆఫీసర్‌గా పని చేసిన పవన్‌కుమార్ అనే అధికారి నిబంధనలకు విరుద్ధంగా కలెక్టర్‌ను తప్పుదోవ పట్టించి కంప్యూటర్లు, ఫర్నీచర్ కొనుగోలు చేయడంతోపాటు కొన్ని సివిల్ పనులు చేశారని సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారికి 2023 డిసెంబర్ 29వ తేదీన లేఖ రాశారు. 2016లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో 10 జిల్లాలను 33 జిల్లాలుగా విభజించారు. వివిధ శాఖలకు జిల్లా అధికారులను నియమించేందుకు రెగ్యులర్ అధికారులు లేకపోవడంతో కింది స్థాయి అధికారులకే అదనపు బాధ్యతలను అప్పగించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెద్దపల్లి జిల్లాకు కూడా అదే ప్రాతిపదికన అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికీ రెగ్యులర్ పోస్టులు భర్తీ కాకపోవడంతో పలువురు అధికారులు అదనపు బాధ్యతల్లోనే కొనసాగుతున్నారు. విద్యా శాఖలో రెగ్యులర్ డీఈవో స్థాయి అధికారులు లేకపోవడంతో అసిస్టెంట్ డైరెక్టర్లను ఆ బాధ్యతల్లో కొనసాగిస్తూ వస్తున్నారు.కరీంనగర్ జిల్లా విద్యా శాఖలో పని చేసే అసిస్టెంట్ డైరెక్టర్ డి మాధవి పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారిగా కొనసాగుతున్నారు. సదరు అధికారి 2021 సెప్టెంబర్ 16 నుంచి పెద్దపల్లి డీఈవోగా 45 నెలలుగా పని చేస్తున్నారు. నాలుగు మాసాల క్రితం ప్రభుత్వం శారద అనే అధికారికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పించి పెద్దపల్లికి బదిలీ చేశారు. అయితే ఆమెకు డీఈవోగా అదనపు బాధ్యతలు ఇవ్వకుండా కరీంనగర్ అసిస్టెంట్ డైరెక్టర్‌ను కొనసాగించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెగ్యులర్ డీఈవోలు లేని చోట అక్కడే అసిస్టెంట్ డైరెక్టర్లుగా పని చేస్తున్న వారికి డీఈవోగా అదనపు బాధ్యతలను అప్పగిస్తున్నారు. గతంలో పెద్దపల్లిలో ఏడీగా విధులు నిర్వహించిన కె రాముకు జనగాం డీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆరు మాసాల క్రితం ఏడీ రామును జగిత్యాల జిల్లాకు బదిలీ చేయగా, ఆయనకు అక్కడే డీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏడీగా పని చేసిన రమేష్‌ను నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీ చేసి అక్కడే డీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. జిల్లా స్థాయి అధికారులుగా ఒకే చోట మూడేళ్లకు మించి పని చేయించరాదనే నిబం?ధనలు ఉన్నప్పటికీ, అదనపు బాధ్యతల్లో ఒక అధికారిని ఒకే చోట సుదీర్ఘంగా కొనసాగించడంపై విమర్శలు వస్తున్నాయి. విద్యార్థి, యువజన సంఘాలకు చెందిన నాయకులు పలు ఆరోపణలు చేస్తూ డీఈవో బాధ్యతల నుంచి తప్పించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఉపాధ్యాయుల శిక్షణ కోసం ప్రభుత్వం ఇచ్చే నిధుల వ్యయంలో అవకతవకలు జరిగాయని, కంప్యూటర్లు, ఫర్నీచర్ కొనుగోళ్లలో నిబంధనలు పాటించలేదని, ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పర్యవేక్షణ కరువైందని, ఏడాది క్రితం ఇక్కడికి కలెక్టర్‌గా వచ్చిన కోయ శ్రీహర్ష ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, నాణ్యమైన విద్యను అందించే విషయమై దృష్టి సారిస్తుండగా డీఈవో పాఠశాలలను అంతంత మాత్రంగానే సందర్శించారని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఆమెను డీఈవో బాధ్యతల నుంచి తప్పించి ఇక్కడే పని చేస్తున్న మరొక అధికారికి బాధ్యతలు అప్పగించాలని విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




## నిందితుల వద్దకే న్యాయమూర్తి.. ప్రజల ప్రశంసల వెల్లువ



**నిజామాబాద్, నవభూమి:-** న్యాయం కోసం బాధితులు కోర్టులను ఆశ్రయిస్తుంటారు. కోర్టుల్లో ఎలాగైనా న్యాయం జరుగుతుందని వారు భావిస్తుంటారు. తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకునేందుకు కోర్టు మెట్లు ఎక్కుతారు. బాధితులైనా, నిందితులైనా కోర్టుకు రావాల్సిందే. నేరం రుజువైతే శిక్ష పడటం ఖాయం. కానీ ఓ కేసులో నిందితులుగా ఉన్న వారి వద్దకు న్యాయమూర్తి నడిచి వస్తే.. ఇది పెద్ద సంచలనమే అవుతుంది. ఇప్పుడు మనం చెప్పుకోబోయేది కూడా ఇలాంటి ఘటనే. నిజామాబాద్ జిల్లా భోధన్ కోర్టు ప్రాంగణంలో ఈ ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. తమ కోసం స్వయంగా న్యాయమూర్తే రావడంతో ఆ నిందితులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇంతకీ ఏం జరిగింది. కోర్టులో తీర్పు చెప్పాల్సిన న్యాయమూర్తి... నిందితుల వద్దకు రావడానికి కారణమేంటో ఇప్పుడు తెలుసుకుందాం.నిజామాబాద్ జిల్లాలోని రుద్రూర్ మండలం రాయకుర్‌కు చెందిన సాయమ్మ, గంగారాం అనే దంపతులపై కోడలు వరకట్నం వేధింపుల కేసు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి తరచూ ఆ దంపతులు కోర్టు హాజరవుతుండేవారు. అదే విధంగా రెండు రోజుల క్రితం కూడా ఆ వృద్ధ జంట కేసు నిమిత్తం భోదన్ కోర్టుకు వచ్చారు. అయితే వారు నడవలేని స్థితిలో ఆటోలో కోర్టు ప్రాంగణానికి వచ్చారు. ఇక్కడే అనూహ్య ఘటన చోటు చేసుకుంది.వృద్ధ దంపతులు నడవలేని స్థితిలో కోర్టుకు వచ్చిన విషయం జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి సాయి శివ దృష్టికి వచ్చింది. దీంతో వారి పరిస్థితిని చూసి చలించిపోయిన సదరు న్యాయమూర్తి బెంచ్ వదిలి స్వయంగా వారి వద్దకు నడుచుకుంటూ వచ్చారు. కోర్టులో ఉండాల్సిన న్యాయమూర్తి అలా తమ ముందుకు రావడంతో ఆ వృద్ధ దంపతులు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. దంపతులు వద్దకు వచ్చిన జడ్జి.. కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతా విన్న న్యాయమూర్తి బాధితుల తప్పేమీ లేదని నిర్ధారించుకుని కేసును కొట్టి వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అయితే ఆ వృద్ధ జంట పట్ల న్యాయమూర్తి వ్యవహరించిన తీరు పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. న్యాయమూర్తులు ఇలా ఉంటే తప్పకుండా న్యాయమే గెలుస్తుందని ప్రజలు చెప్పుకుంటున్నారు. అంతే కాకుండా తమ వద్దకు స్వయంగా న్యాయమూర్తి రావడంతో వృద్ధ దంపతుల ఆనందం అంతా ఇంతా కాదు. తమ బాధను గుర్తించి.. తమ తప్పేమీ లేదని కేసును కొట్టివేయడంపై కూడా వారు హర్షం వ్యక్తం చేశారు.

## వాసాలమర్రి దశ తిరిగేనా?

**తుర్కపల్లి,నవభూమి:-** మండలంలోని వాసాలమర్రి గ్రామాభివృద్ధిపై ప్రజల్లో మళ్లీ ఆశలు మొదలయ్యాయి.ఈనెల 6వతేదీన సీఎం రేవంత్‌రెడ్డి సభలో మా ట్లాడుతూ కేసీఆర్ హామీ ఇచ్చి వదిలేసినట్లుగా తాము చే యమని,వాసాలమర్రి ఇక్కట్లుతీరుస్తానని చెప్పడం, నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గ్రామంలో పర్యటిస్తుండటంతో గ్రామ దశ తిరగనుందని భావిస్తున్నారు. సీఎం ఆ దేశాలతో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,కలెక్టర్ హనుమంతరావుతో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి బుధశారం గ్రామంలో పర్యటించి సమస్యలపై అధ్యయ నం చేశారు. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 227 మంది లబ్ధిదారులను గుర్తించారు. వారందరికీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ఇళ్లు మం జూరు పత్రాలు అందజేసేందుకు ఏర్పాటు చేశారు.అన్నీ అసంపూర్తి పనులు...మాజీ సీఎం కేసీఆర్ వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకుని గ్రామ పునర్నిర్మాణం చేసి గ్రామ రూపురేఖలే మారుస్తానని హామీ ఇచ్చారు. ఆ మేరకు గ్రామస్థుల ఆర్థి క స్థితిగతులు, జీవన ప్రమాణాలు, గ్రామంలోని మౌలిక వసతులు తదితర అంశాలపై రచ్చబండలో చర్చించి ప్రజల ఆర్థిక, ఆరోగ్య స్థితి గతులపై హెల్త్‌ప్రొఫైల్ తయారు చేశారు. గ్రామంలో పక్కా ఇళ్లు, అంతర్గ మురుగుకాల్వల నిర్మాణం, పాఠశాలల భవన నిర్మాణాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పీహెచ్‌సీ సబ్‌సెంటర్ నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ. 58.25కోట్లు అప్పటి ప్రభుత్వం మంజూరుచేసింది. ఆయా నిధులతో గ్రామ పునర్నిర్మాణ ప్రక్రియను ప్రారంభించి కొన్ని అభివృ ద్ధి పనులు చేపట్టారు. ఇప్పటివరకు అంగన్‌వాడీ కేంద్రం తో పాటు పీహెచ్‌సీ సబ్‌సెంటర్, విద్యుత్ సబ్‌స్టేషన్‌ను నిర్మించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల భవన నిర్మాణా ల పనులు స్లాబ్‌వరకు వచ్చి అసంపూర్తిగా నిలిచిపోయా యి. గత ప్రభుత్వం నిధులు సకాలంలో మంజూరు చేయకపోవడంతో గ్రామంలో చేపట్టాల్సిన పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో అభివృ ద్ధి కుంటుపడింది. గ్రామం లో నాలుగు లేన్ల రోడ్డు విస్తరణ కోసం కొందరి ఇళ్లు కూ ల్చివేశారు. వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ ఎవరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు మాత్రం రాలేదు.ఆశలో ఎదురుచూపులు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామ పునర్నిర్మాణం చేపట్టి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి వాసాలమర్రిని బంగారు వాసాలమర్రిగా మారుస్తానని కేసీఆర్ ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయింది. గ్రామంలో పలు అభివృద్ధి పనులు మధ్యలోనూ నిలిపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో గ్రామంలో మళ్లీ అధికారులు వారం రోజులుగా పర్యటించి గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, నిలిచిపోయిన పనులపై అధ్యయనంచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పనులను కొనసాగిస్తారా లేక కొత్త పథకాలతో కొత్త పనులను చేపడుతారా అని గ్రామస్థులు కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు.

